


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 11 | సంచిక : 10 | పేజీలు : 4+8 | ఎగ్జిక్యూటివ్ ఎడిటర్ : పి. గౌతమి | ఆదివారం 15 సెప్టెంబర్ 2024

Published form Medchal Malkajgiri, Circulated by Hyderabad, Rangareddy, Medak, Sangareddy, Siddipet, Nalgonda

## గ్రే హౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలో హైడ్రా..

# త్వరలోనే సర్కారు ఆర్డినెన్స్





- 6 వారాల తర్వాత అసెంబ్లీలో బిల్లు
- చట్టబద్ధతపై సందేహాలు వద్దు
- జీవో 99 ద్వారా ఏర్పాటయ్యింది
- త్వరలో మరిన్ని అధికారాలు
- కమిషనర్ రంగనాథ్ వెల్లడి

హైదరాబాద్ పెన్ పవర్:(గ్రేహౌండ్స్, టాస్క్ ఫోర్స్ తరహాలో హైడ్రా ఉండబోతోందని కమిషనర్ రంగనాథ్ చెప్పారు. హైడ్రా చట్టబద్దతపై కొందరు హైకోర్టును ఆశ్రయించడంపై ఆయన మాట్లాడుతూ.. దీనిపై ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేస్తుందని చెప్పారు. జీవో 99 ద్వారా జూలై 19న హైడ్రా ఏర్పాటయ్యిందని వివరించారు. త్వరలోనే సర్కారు ఆర్డినెన్స్ జారీ చేయనుందని, ఆరు వారాల్లో అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టబోతోందని అన్నారు. హైడ్రా చట్టబద్దతపై ఎవరికీ ఎలాంటి సందేహాలు అవసరం లేదని అన్నారు. అసెంబ్లీలో బిల్లు పాసైన తర్వాత మరిన్ని విశేష అధికారాలు రాబోతున్నాయని అన్నారు. తెలంగాణ భూ ఆక్రమణ చట్టం–1905కు సవరణ చేసి కొత్త చట్టాన్ని తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ప్రస్తుతం ఉన్న చట్టంలోని 1ఎ, 7ఎ సెక్షన్లను సవరించనుంది. అసెంబ్లీ సమావేశాలు లేనందున చట్టం తేవడం ప్రస్తుతానికి వీలు కాదు. రెవెన్యూ, నీటిపారుదల, పురపాలక, జీహెచ్ఎంసీ, బీపాస్, వాల్టా, ఫైర్ సర్వీసెస్ తదితర శాఖలకు చట్టం ద్వారా ఉన్న కొన్ని అధికారాలను, కొన్ని ప్రత్యేక జీవోల ద్వారా ఉన్న అధికారాలను తాజాగా తెచ్చే ఆర్డినెన్స్ ద్వారా హైడ్రాకు అప్పగించే అవకాశం ఉంది.

---

# ఫిరాయింపుల్లో బీఆర్ఎస్‌కు డాక్టరేట్



- 80 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నా చేర్చుకున్నరు
- దళితులు సీఎల్పీ లీడర్ అయితే ఓర్వలేదు
- అప్పుడు రాజకీయ పునరేకీకరణ అన్నరు కదా
- బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటై మా ప్రభుత్వాన్ని కూలగొడ్తమని బెదిరించిండ్రు
- మా మనోధైర్యం దెబ్బతీస్తె ఊకుంటమా
- బీఆర్ఎస్ నేతలు ఒళ్లు దగ్గర పెట్టుకొని మాట్లాడాలె
- కౌశిక్ రెడ్డి ఆంధ్రోళ్లపై మాట్లాడిన వీడియో కేటీఆర్ కు పంపుతం
- హైదరాబాద్ ఇమేజ్ దెబ్బతీసే కుట్రలు సహించం

వివరాలు 2లో..

---

## ఈ నెల 20న తెలంగాణ

# కేబినెట్ సమావేశం

- సాయంత్రం నాలుగు గంటలకు కేబినెట్ సమావేశం
- సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరగనున్న కేబినెట్ భేటీ
- మంత్రివర్గ సమావేశంలో వివిధ అంశాలపై చర్చ



హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గం ఈ నెల 20న సమావేశం కానుంది. సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

వివరాలు 2లో..

---



## పదేళ్లు బీఆర్ఎస్ రాష్ట్రాన్ని

# పట్టిపీడించింది

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ రాష్ట్రాన్ని బీఆర్ఎస్ పార్టీ పదేళ్లపాటు పట్టిపీడించిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. ప్రజల ఆశీర్వాదంతో ప్రజా ప్రభుత్వం, ఇందిరమ్మ రాజ్యం వచ్చిందని అన్నారాయన. పెద్దపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు పారిశ్రామిక, ఐటీ మినిస్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణతో కలిసి ఉపముఖ్యమంత్రి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ప్రగతి సభ నిర్వహించారు. స్థానిక నాయకులు, పెద్దపల్లి జిల్లాలోని నియోజకవర్గాలకు చెందిన ఎమ్మెల్యేలు, కాంగ్రెస్ కార్యకర్తలు సభలో పాల్గొన్నారు.డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రజా పాలనలో ప్రజల అవసరనికే బడ్జెట్ కేటాయింపులు జరిగాయి. ఈ ఒక్కరోజే (సెప్టెంబర్ 14) 5 సబ్ స్టేషన్లకు

వివరాలు 2లో..

---



## గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25 వేల మంది పోలీసులతో

# భారీ బందోబస్తు

- అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 25 వేలమందితో బందోబస్తు
- 16, 17 తేదీల్లో నిమజ్జనం ఉండటంతో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడి
- ప్రజలు, అధికారులు సహకరించాలన్న సీవీ ఆనంద్

వివరాలు 2లో..

హైదరాబాద్ పెన్ పవర్: హైదరాబాద్‌లో గణేశ్ నిమజ్జనం సందర్భంగా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్ తెలిపారు. నగరంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 25 వేలమందితో బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు. ప్రతి ఏడాది

---

## విశాఖలో రజనీకాంత్ సినిమా షూటింగ్... స్పాట్ కు సమీపంలో

# అగ్ని ప్రమాదం



- కూలీ చిత్రంలో నటిస్తున్న రజనీకాంత్
- విశాఖలో కంటైనర్ టెర్మినల్ సమీపంలో చిత్రీకరణ
- నౌక వద్ద చెలరేగిన మంటలు
- కూలీ సెట్స్ పై ఆందోళన

హైదరాబాద్ పెన్ పవర్: దక్షిణాది సూపర్ స్టార్ రజనీకాంత్ నటిస్తున్న తాజా చిత్రం 'కూలీ' ప్రస్తుతం విశాఖపట్నంలో చిత్రీకరణ జరుపుకుంటోంది. అయితే, ఈ సినిమా షూటింగ్ స్పాట్ కు సమీపంలో అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. శాఖ బీచ్ రోడ్డులోని కంటైనర్ టెర్మినల్ వద్ద చిత్రీకరణ జరుగుతుండగా... ఓ కార్గో షిప్ లిథియం అయాన్ బ్యాటరీల లోడుతో పోర్టు వద్దకు వచ్చింది. ఆ నౌక వద్ద మంటలు చెలరేగడంతో 'కూలీ' సెట్స్ పై ఆందోళన నెలకొంది. కంటైనర్ టెర్మినల్ కు చాలా దగ్గరగా

వివరాలు 2లో..

---

## కేసీఆర్, కేటీఆర్ నాలుకలు కూడా కోస్తాం...

# కేసీఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారు

- రేవంత్ రెడ్డిని తిడితే నాలుకలు కోస్తామన్న జగ్గారెడ్డి
- ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ ను డిస్టర్బ్ చేస్తున్నారని మండిపాటు
- కేసీఆర్ సీఎం అయిన రోజే రాజకీయాల్లో విలువలు నశించాయని విమర్శ

వివరాలు 2లో..



---

# హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారు

- శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం పేరుతో మోసాలు చేశారని మండిపాటు
- హరీశ్ రావు చేసిన మోసాలు ఒక్కటొక్కటి బయటకు వస్తున్నాయన్న మంత్రి
- మదర్ డైరీ అభివృద్ధికి సహకరించాలని కలెక్టర్లు, కొండా సురేఖకు విజ్ఞప్తి

హైదరాబాద్ పెన్ పవర్: శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం పేరుతో హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండిపడ్డారు. శ్రీజ పాల ఉత్పత్తి కేంద్రం హరీశ్ రావుకు బినామీగా ఉంది అని ఆరోపించారు. నల్గొండ, రంగారెడ్డి జిల్లాల పాల ఉత్పత్తిదారుల మదర్ డైరీ ఎన్నికలు జరిగాయి. ఎన్నికల్లో

వివరాలు 2లో..



---

## యుద్ధ ప్రాతిపదికన కాల్వలు

# పునరుద్ధరించాలి



- వరదలతో రూ. 10,300 నష్టం వాటిల్లింది
- ఇండ్లు కోల్పోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లు
- సాయం కోసం ప్రధాని, కేంద్ర హోం మంత్రిని కలుస్తా
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

వివరాలు 2లో..

హైదరాబాద్ పెన్ పవర్: జిల్లాలోని పాలేరు ఎడమ కాల్వకు పడిన గండి పనులను 24 గంటలూ కొనసాగేలా చేసి నాలుగురోజుల్లో పంటలకు నీళ్లు వదలాలని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. పాలేరు నియోజకవర్గంలో ఇవాళ ఆయన పర్యటించారు.

---

# మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు సీఐడీ నోటీసులు



- వాణిజ్య పన్నుల శాఖలో కుంభకోణం
- బోగస్ ఇన్వాయిస్ లతో స్కామ్
- కేసులో ఏ5గా సోమేశ్ కుమార్

హైదరాబాద్ పెన్ పవర్: తెలంగాణ వాణిజ్య పన్నుల శాఖ కుంభకోణంలో సీఐడీ అధికారులు దర్యాప్తును ముమ్మరం చేశారు. రాష్ట్ర మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు

వివరాలు 2లో..

---

## చంద్రబాబు, వైఎస్‌తోనే కొట్లాడాం...

# రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు

- చరిత్రలో రేవంత్ రెడ్డిలాంటి సీఎంలను చాలామందిని చూశామన్న కేటీఆర్
- కిరణ్ కుమార్ రెడ్డి, రోశయ్యలతో పోలిస్తే రేవంత్ చాలా చిన్నోడని విమర్శ
- హైదరాబాద్ భాషలో రేవంత్ రెడ్డి ఓ బుల్లెబ్బాయ్ అని చురక

హైదరాబాద్ పెన్ పవర్: తాము చంద్రబాబు, వైఎస్ రాజశేఖరరెడ్డి వంటి వారితోనే కొట్లాడామని, కానీ వారికింద రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్... ఆయనను పరామర్శించిన అనంతరం మీడియాతో మాట్లాడారు. రేవంత్ రెడ్డిపై తీవ్రస్థాయిలో నిప్పులు చెరిగారు."చరిత్రలో నీలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులు... నీలాంటి తలమాసిన ముఖ్యమంత్రులు మస్తుగ (ఎంతోమంది) వచ్చారు... మస్తుగ పోయారు. పెద్దపెద్దవాళ్లతో కొట్లాడాం. చంద్రబాబుతో



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# రాహుల్ గ్రాఫ్ పెరుగుతోందా...

పొలిటికల్ సెన్సేషన్. ఫైర్ బ్రాండ్ పాలిటిక్స్‌కు కేరాఫ్. అతని ప్రతి మాట ఇప్పుడో పెద్ద సంచలనం. తానిచ్చే ప్రతి స్టేట్‌మెంట్ చర్చనీయాంశమే. గడ్డుకాలం అయిపోయింది. సీన్ మారింది. ఇప్పుడు రాహుల్ గాంధీ మాట్లాడే ప్రతీమాటకు బీజేపీ ఆలోచించి సమాధానం చెప్పే పరిస్థితి వచ్చేసింది. ఒకప్పుడు రాహుల్ ఏ కామెంట్ చేసినా లైట్ తీసుకున్న కమలనాథులు ఇప్పుడు ప్రతీ చిన్న మాటకు కౌంటర్ ఇవ్వడం లేకపోతే సంజాయిషీ ఇచ్చుకుంటున్నారు. అంతలా కమలం పార్టీ కళ్లలో నలుసులా మారారు రాహుల్ గాంధీ.అమెరికా పర్యటనలో రాహుల్ చేసిన కామెంట్స్ దుమారం లేపుతున్నాయి. మోదీ, ఖీూ టార్గెట్‌గా విమర్శల దాడి పెంచుతున్నారు. మోదీ అంటే విద్వేషం లేదంటూనే మాటల బాణాలు ఎక్కుపెడుతున్నారు. యూఎస్ టూర్‌లో రాహుల్ చేస్తున్న వ్యాఖ్యలు కాంట్రవర్సీ అవుతున్నాయి. సిక్కులు భారతదేశంలో తలపాగా పెట్టుకోవడానికి, గురుద్వారాకు వెళ్లడానికి అనుమతించబోతున్నారా లేదా అనేదానిపై పోరాటం అంటూ వ్యాఖ్యలు చేశారు. ఇది కేవలం సిక్కులకే కాదు, అన్ని మతాలకు సంబంధించిన విషయమంటూ కామెంట్ చేశారు రాహుల్.2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాల తర్వాత పీఎం మోదీ పట్ల ఉన్న భయం పోయిందంటున్నారు రాహుల్. ఎన్నికల తర్వాత ఏదో మార్పు వచ్చిందని.. అంతకముందు ప్రధాని మోదీ భయానక వాతావరణాన్ని సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. వివిధ ఏజెన్సీలు, మీడియా, ఐటీ చిన్న, మధ్య తరహా వ్యాపారాల్లో కూడా భయాన్ని కల్పించే ప్రయత్నం జరిగిందన్నారు. కానీ అవేమీ పని చేయలేదని.. అందరిలో భయం మాయమైందంటున్నారు. మోదీ ప్రభావం తగ్గిపోయిందని.. 56 ఇంచుల ఛాతీ, దేవుడితో ప్రత్యక్ష సంబంధం అంతా పోయిందంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు రాహుల్ గాంధీ.రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ సీరియస్‌గా రియాక్ట్ అవుతోంది. విదేశీ గడ్డపై భారత్ పరువు తీసేందుకు రాహుల్ ప్రయత్నిస్తున్నారని.. సిక్కుల ఊచకోతకు ఎవరు కారణమో రాహుల్ సమాధానం చెప్పాలంటూ ప్రశ్నిస్తోంది. లోక్‌సభలో ప్రతిపక్ష హోదాలో ఉన్న రాహుల్ బాధ్యతాయుతంగా మాట్లాడటం నేర్చుకోవాలంటూ సూచిస్తున్నారు కమలనాథులు.సార్వత్రిక ఎన్నికల ప్రక్రియపై కూడా విమర్శలు చేశారు రాహుల్. ఎన్నికలు పారదర్శకంగా జరిగినట్లు తాను భావించట్లేదని.. ఫేర్ ఎలక్షన్ జరిగితే బీజేపీకి 240 సీట్లు కూడా వచ్చేవి కావంటున్నారు రాహుల్. ఆర్థిక అండతో పాటు ఎన్నికల సంఘం కూడా బీజేపీకి ఏం కావాలో అదే చేసిందని.. తమ బ్యాంకు అకౌంట్లను సీజ్ చేసి ప్రచారంపై దెబ్బ కొట్టే ప్రయత్నం చేశారన్నారు రాహుల్. రిజర్వేషన్ల రద్దు వ్యవహారం కాంగ్రెస్ పార్టీ నిర్ణయమేననే చర్చకు తావిచ్చినట్టయింది. రిజర్వేషన్ల కొనసాగింపుపై తన విధానపరమైన నిర్ణయం ఏమిటో రాహుల్ గా?ంధీ చెప్పకనే చెప్పారనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయి. ఇది- దేశ సామాజిక సమతౌల్యాన్ని దెబ్బ తీస్తుందని, రిజర్వేషన్ల వల్ల లబ్ది పొందుతున్న వారి విస్తృత ప్రయోజనాలకు విఘాతంలా పరిణమిస్తుందనే ఆందోళనలకు తెర తీసినట్టయింది. జాతీయ స్థాయిలో పలు రాజకీయ పార్టీలు దీనిపై స్పందించాయి. రాహుల్ వ్యాఖ్యలను తప్పుపట్టాయి. నిజానికి- రిజర్వేషన్లతో కాంగ్రెస్ పార్టీకి సంక్లిష్టమైన సంబంధం ఉంది. రిజర్వేషన్లను అమలు చేసే విషయంలో తరచుగా అట్టడుగు వర్గాల ఛాంపియన్‌గా నిలుస్తుంటుంది. చరిత్రను నిశితంగా పరిశీలించగలిగితే మాత్రం కొన్ని లోపాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయనడంలో సందేహాలు అక్కర్లేదు. వైసీపీలో యాంకర్ శ్యామలకు కీలక పదవి: రోజాతో సమాన హోదా రిజర్వేషన్ల విషయంలో పార్టీ వ్యవస్థాపకుడు, తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ విస్తృతమైన ప్రయోజనాలను అమలు చేయడానికి వెనుకాడారు. అనంతరం ఇందిరా గాంధీ పదవీకాలం కూడా కీలకమైన రిజర్వేషన్ల విధానాలకు వ్యతిరేకంగా వ్యవహరించారనే అభిప్రాయాలు ఉన్నాయి. మాజీ ప్రధాని, రాహుల్ గాంధీ తండ్రి రాజీవ్ గాంధీ ఓబీసీలను మూర్ఖులుగా అంటూ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు.అగ్రరాజ్యం అమెరికాకు వెళ్లిన రాహుల్.. ఐఖీఎల మీటింగ్‌లో బీజేపీ తీరుపై తీవ్రస్థాయి విమర్శలు చేస్తున్నారు. రోజురోజుకు పెరుగుతోన్న రాహుల్ గ్రాఫ్.. ఐఖీఎల్లో వస్తున్న స్పందన చూసి బీజేపీ నేతలు తట్టుకోలేకపోతున్నారని కాంగ్రెస్ ఆరోపిస్తోంది. రాహుల్ ప్రతి మాటలో నిజం ఉందని.. బీజేపీ వ్యవస్థలను నాశనం చేసిందని.. దేశాన్ని ఆగం పట్టించిందని ఘాటుకు కౌంటర్ ఇస్తోంది హస్తం పార్టీ. ఈ నేపథ్యంలో రాహుల్ గాంధీ యూఎస్ టూర్‌లో చేసిన వ్యాఖ్యలు బీజేపీ వర్సెస్ కాంగ్రెస్‌గా డైలాగ్‌వార్‌కు తెరదీశాయి. ఇది ఎటు టర్న్ తీసుకుంటుందోనన్న చర్చ జరుగుతోంది.అమెరికా పర్యటనలోఉన్న కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ భారత్ దేశంలో రిజర్వేషన్ల విషయంతో పాటు పలు అంశాలపై కీలక వ్యాఖ్యలు చేశారు. రాహుల్ వ్యాఖ్యలపై బీజేపీ నేతలు మండిపడుతున్నారు. విదేశాల్లో భారత్ కు వ్యతిరేకంగా మాట్లాడటం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. అమెరికాలో భారత దేశాన్ని కించపర్చేలా వ్యాఖ్యలు చేసిన రాహుల్ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. ఈ క్రమంలో రాహుల్ వ్యాఖ్యలపై అమిత్ షా స్పందించారు.. దేశ వ్యతిరేక ప్రకటనలు చేయడం, దేశాన్ని విచ్ఛిన్నం చేసే శక్తులకు అండగా నిలవడం రాహుల్, కాంగ్రెస్ పార్టీ నేతలకు అలవాటుగా మారిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.రాహుల్ గాంధీకి ఒక విషయం స్పష్టం చేయాలని అనుకుంటున్నాను.. బీజేపీ ఉన్నంతకాలం దేశంలో రిజర్వేషన్లను ఎవరూ రద్దు చేయలేరు. అదేవిధంగా దేశ భద్రతతో ఆటలాడలేరని అమిత్ షా అన్నారు. రాహుల్ గాంధీ ప్రతీసారి దేశ భద్రతను ముప్పులో పడేస్తున్నారు. దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీస్తున్నారని అమిత్ షా అన్నారు. ప్రాంతీయ వాదం, మతం, భాష పరంగా చీలికలు తెచ్చే కాంగ్రెస్ రాజకీయాలను రాహుల్ ప్రకటన బయటపెట్టిందని అమిత్ షా అన్నారు.

# పదేళ్లు బీఆర్ఎస్ రాష్ట్రాన్ని పట్టిపీడించింది

- మొదటి పేజీ తరువాయి

శంకుస్థాపన చేశాం. జీవో ఇచ్చాకే రూ.30 కోట్లతో పనులు ప్రారంభించాం. నియోజకవర్గం వ్యాప్తంగా రూ.85 కోట్లతో పలు అభివద్ధి పనులకు శంకుస్థాపనలు చేపట్టాము. రూ.11 వేల కోట్ల నిధులు పెద్దపల్లి జిల్లాకు కేటాయించామని తెలిపారు. మహిళాలకు సంవత్సరానికి రూ.20 వేల కోట్లు వడ్డీలేని రుణాలు అందిస్తున్నామని చెప్పారు. కాచాపూర్ లో పైలెట్ ప్రాజెక్ట్ గా మహిళాలతో సోలార్ పవర్ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తామని హామి ఇచ్చారు. ఉత్పత్తి అయిన సోలార్ విద్యుత్ ను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని అన్నారు. పత్తిపాక రిజర్వాయర్.. ఈ ప్రాంత రైతుల చిరకాల వాంఛ ఆ అంశాన్ని బడ్జెట్ లో పెట్టామని త్వరలో నిధులు మంజూరు చేస్తామని విక్రమార్క అన్నారు.

రైతు రుణ మాఫీ పూర్తి స్థాయిలో అమలు చేస్తామని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. అర్హులైన రైతులందరికీ రూ.2లక్షల రుణమాఫీ చేస్తామన్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ కాంగ్రెస్ గవర్నమెంట్ అందిస్తుందని ఎంపీ గడ్డం వంశీకృష్ణ అన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చేస్తోందని ఎంపీ తెలిపారు. గత బీఆర్ఎస్ సర్కార్ ప్రజల్ని మోసం చేసిందని పెద్దపల్లి ఎంపీ మండిపడ్డారు.

# ఫిరాయింపుల్లో బీఆర్ఎస్‌కు డాక్టరేట్

**హైదరాబాద్ పెన్ పవర్:** పార్టీ ఫిరాయింపుల్లో బీఆర్ఎస్ డాక్టరేట్ చేసిందని రవాణాశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఇవాళ గాంధీభవన్ లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 80 మంది ఎమ్మెల్యేల బలం ఉన్నా కాంగ్రెస్ పార్టీ శాసనసభాపక్షాన్ని బీఆర్ఎస్ లో విలీనం చేసుకున్నారని గుర్తు చేశారు. ఒక దళితుడు సీఎల్పీ నేతల అయితే ఓర్చులేకే కేసీఆర్ ఫిరాయింపులను ప్రోత్సహించారని అన్నారు. అప్పడు రాజకీయ పునరేకీకరణ అంటూ కొత్త భాష్యం చెప్పారని విమర్శించారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రగతి భవన్ ను జ్యోతిబాపూలే ప్రజాభవన్ గా మార్చామని, ముళ్ల కంచెలు తొలగించామని, ప్రజాస్వామ్యయుత పాలన అందిస్తున్నామని అన్నారు. ఇందిరా పార్కు వద్ద ధర్నా చేసుకోనే అవకాశం ఇచ్చామని, కాళేశ్వరం సందర్శనకు వెళ్లిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఎలాంటి ఆటంకం కలిగించలేదని అన్నారు. వీటికి ఆకర్షితులై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కాంగ్రెస్ లో చేరుతున్నారని చెప్పారు. ఇప్పుడు తమ పార్టీలో చేరుతున్న వారిపై బురద చల్లుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పాడి కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలు ఆంధ్ర ప్రాంతం వారిని రెచ్చగొట్టేలా ఉన్నాయని, ఆంధ్రోళ్లపై ఆయన మాట్లడిన వీడియోను కేటీఆర్ కు పంపుతానని పొన్నం చెప్పారు. పాడి కౌశిక్ రెడ్డి చీర, గాజులు పంపి

అవమానించారని అన్నారు. కేసీఆర్ కూడా ఆంధ్రా ప్రాంతం వారికి వ్యతిరేకంగా మాట్లాడారని అన్నారు. 'మాది బిర్యానీ.. మీది పెండ అని అనలేదా... ' అంటూ గుర్తు చేశారు. కలహాలు సృష్టించి హైదరాబాద్ ఇమేజ్ ను దెబ్బతీస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజాప్రతినిధుల ఇండ్లపై దాడులు మంచి సంస్కృతి కాదని అన్నారు. కాంగ్రెస్ టాలెంటెడ్ పార్టీ అని, ఎవరూ చెప్పాల్సిన అవరం లేదని అన్నారు. పదేండ్లు పాలించిన వాళ్లు పది నెలలు కూడా ఓపిక పట్టడం లేదని, దానినే అసహనం అంటారని అన్నారు. సమావేశంలో సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# హరీశ్ రావు ఎన్నో మోసాలు చేశారు

- మొదటి పేజీ తరువాయి

గుడిపాటి మధుసూదన్ రెడ్డి మదర్ డైరీ చైర్మన్‌గా ఎన్నికయ్యారు. గెలిచిన డైరెక్టర్లకు ఎన్నికల అధికారితో కలిసి మంత్రి సర్టిఫికెట్లను అందించారు.ఈ సందర్భంగా కోమటిరెడ్డి మాట్లాడుతూ... హరీశ్ రావు చేసిన మోసాలు ఒక్కొక్కటిగా బయటకు వస్తున్నాయన్నారు. మదర్ డైరీ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆరుకు ఆరు స్థానాలు గెలుచుకుందన్నారు. ఉమ్మడి నల్గొండ, రంగారెడ్డి జిల్లాల్లో అన్ని ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లు, ఆసుపత్రుల్లో మదర్ డైరీ పాలు సరఫరా చేయాలని ఆయా జిల్లాల కలెక్టర్లకు సూచించారు. యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి మదర్ డైరీ నుంచి అందే నెయ్యితో లడ్డూలు తయారయ్యేలా చూడాలని మరో మంత్రి కొండా సురేఖను కోమటిరెడ్డి కోరారు. వేములవాడ దేవస్థానం లడ్డూల తయారీకి

కూడా మదర్ డైరీ నెయ్యిని ఉపయోగించాలని విజ్ఞప్తి చేశారు. మదర్ డైరీని ఇలా ఆదుకోవడం ద్వారా ఈ డైరీకి ఉన్న రూ.60 కోట్ల అప్పును త్వరగా తీర్చవచ్చని తెలిపారు. పాల ఉత్పత్తిలోనూ బీఆర్ఎస్ ప్రభుత్వం దోపిడీ చేసిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం మదర్ డైరీ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు.

## కేసీఆర్, కేటీఆర్ నాలుకలు కూడా కోస్తాం...

# కేసీఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారు

**హైదరాబాద్ పెన్ పవర్:** తమ నాయకుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని తిడితే... కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తిట్టిన వాళ్ల నాలుకలు కోస్తారని ఆ పార్టీ సీనియర్ నేత జగ్గారెడ్డి అన్నారు. కేటీఆరే కాదు ఆయన బాబు కేసీఆర్ నాలుక కూడా కోస్తామని హెచ్చరించారు. రేవంత్ పై కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేసిన నేపథ్యంలో జగ్గారెడ్డి ఈమేరకు స్పందించారు. ప్రశాంతంగా ఉన్న హైదరాబాద్ ను చెడగొట్టాలని చూస్తున్నారంటూ బీఆర్ఎస్ పై మండిపడ్డారు. వినాయక నిమజ్జనం కార్యక్రమాన్ని డిస్టర్బ్ చేయాలని బీఆర్ఎస్ ప్రయత్నిస్తోందని విమర్శించారు. పోలీసులు వినాయక నిమజ్జనం బందోబస్తు చూసుకోవాలా? లేక బీఆర్ఎస్ నేతల పంచాయితీ చూసుకోవాలా? అని ప్రశ్నించారు. అరెకపూడి గాంధీ, కౌశిక్ రెడ్డిల గొడవ ఆ పార్టీ అంతర్గత వ్యవహారమని అన్నారు. హరీశ్ రావు నీకు సిగ్గుందా? అని జగ్గారెడ్డి ప్రశ్నించారు. తెలంగాణ ఏర్పడిన పదేళ్ల తర్వాత ప్రాంతీయతత్వాన్ని ఎందుకు రెచ్చగొడుతున్నారని మండిపడ్డారు. కేసీఆర్ తాతలు విజయనగరం నుంచి వచ్చారని చెప్పారు. అధికారం పోయిన తర్వాత కేటీఆర్ కు, బీఆర్ఎస్ నేతలకు ఏమీ అర్థం కావడం లేదని... అందుకే రోడ్లపై పడుతున్నారని ఎద్దేవా చేశారు.పార్టీలు మారిన నేతలకు కండువాలు కప్పే సాంప్రదాయం ఉమ్మడి ఏపీలో ఉండేది కాదని... కేసీఆర్ సీఎం అయిన తర్వాత ఈ సాంప్రదాయానికి తెర లేపారని విమర్శించారు.2014-18 మధ్య కాలంలో కాంగ్రెస్ కు చెందిన నలుగురు ఎంపీలు, 25 మంది ఎమ్మెల్యేలు, 18 మంది ఎమ్మెల్సీలు బీఆర్ఎస్ లో చేరినప్పుడు ఆ పార్టీ నేతలు ఎందుకు మాట్లాడలేదని ప్రశ్నించారు. పార్టీ మారిన నేతలకు కేసీఆర్ మంత్రి పదవులు ఇచ్చారని దుయ్యబట్టారు. పార్టీ ఫిరాయింపులకు కేసీఆర్ ఆద్యుడని, కేసీఆర్ ముఖ్యమంత్రి అయిన రోజే రాజకీయాల్లో విలువలు నశించాయని చెప్పారు.

# యుద్ధ ప్రాతిపదికన కాల్వలు పునరుద్ధరించాలి

- మొదటి పేజీ తరువాయి

ముందుగా కూసుమంచి మండలం హట్యాతండా వద్ద పాలేరు ఎడమ కాల్వకు గండి పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. ఆగస్టు 31 నుంచి సెప్టెంబర్ 6 వరకు రాష్ట్రంలో కురిసిన అతి భారీ వర్షాలు, వరదలతో దాదాపు 10 వేల 300 కోట్లకు పైగా నష్టం వాటిల్లింది. ఇండ్లు కోల్పోయిన వారికి నెలాఖరులోగా ఇందిరమ్మ ఇండ్లను కట్టిస్తాం. వరద సాయం కోసం వారంలోగా ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షాను కలుస్తానన్నారు. గండి పూడిక వివరాలు, తాత్కాలికంగా చేపడుతున్న పనులపై ఆరా తీశారు. కాల్వ శాశ్వత పునరుద్ధరణ పనులను కూడా సమాంతరంగా నిర్వహించాలని సూచించారు. గంటల వ్యవధిలో 37 నుండి 38 సెం.మీ. మేర కుంభవృష్టి వర్షం పడింది. ఇండ్లు, పశువులు, పంట పొలాలు, రోడ్లు, బ్రిడ్జి కొట్టుకుపోయి పెద్ద ఎత్తున నష్టపోయాం అన్నారు. వరద సాయం కోసం వారంలో కేంద్ర ప్రభుత్వ పెద్దలను కలుస్తానని చెప్పారు. పంట నష్టపోయిన ప్రతి రైతుకు ఎకరాకు రూ. 10 వేలు నష్టపరిహారం అందిస్తాం. ఇండ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇండ్ల కింద 5 లక్షల రూపాయలు మంజూరు చేస్తామన్నారు. అనంతరం కూసుమంచి మండలం మల్లాయిగూడెం,

కట్టు కాచారం, తిరుమలాయపాలెం మండలం రావిచెట్టు తండ వద్ద దెబ్బతిన్న రోడ్లు, బ్రిడ్జి, విద్యుత్ స్తంభాలు పరిశీలించి వాటి పునరుద్ధరణకు తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు పలు సూచనలు చేశారు.

# మాజీ చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ కు సీఐడీ నోటీసులు

- మొదటి పేజీ తరువాయి

సీఐడీ పోలీసులు నోటీసులు జారీ చేశారు. వస్తువులు సరఫరా చేయకపోయినా బోగస్ ఇన్వాయిస్ లను సృష్టించారని అధికారులు గుర్తించారు. సోమేశ్ కుమార్ తో పాటు మరో ముగ్గురు అధికారులకు సీఐడీ అధికారులు నోటీసులు ఇచ్చారు. త్వరలోనే వీరి స్టేట్మెంట్లను రికార్డు చేయనున్నారు. ఈ కేసులో ఏ1గా వాణిజ్య పన్నుల అదనపు కమిషనర్ కాశీ విశ్వేశ్వరరావు, ఏ2గా ఉప కమిషనర్ శివరామ్ ప్రసాద్, ఏ3గా హైదరాబాద్ ఐఐటీ ప్రొఫెసర్ శోభన్ బాబు, ఏ4గా ప్లియంటో టెక్నాలజీస్ ఉండగా... సోమేశ్ కుమార్ ను ఏ5గా సీఐడీ పోలీసులు చేర్చారు.

## ఈ నెల 20న తెలంగాణ

# కేబినెట్ సమావేశం

- మొదటి పేజీ తరువాయి

అధ్యక్షతన కేబినెట్ భేటీ జరగనుంది. ఈ కేబినెట్ సమావేశంలో వివిధ అంశాలపై చర్చించనున్నారు. ఇటీవల భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టంపై ఈ సమావేశంలో చర్చించే అవకాశం ఉంది.

## గణేశ్ నిమజ్జనం సందర్భంగా 25 వేల మంది పోలీసులతో

# భారీ బందోబస్తు

- మొదటి పేజీ తరువాయి

నిమజ్జనం సందర్భంగా పోలీసులు పటిష్ఠమైన బందోబస్తును ఏర్పాటు చేస్తారు. ఈ ఏడాది కూడా ఘర్షణలు జరగకుండా, ప్రాణనష్టం జరగకుండా, సమస్యలు తలెత్తకుండా ఏర్పాట్లు చేస్తున్నట్లు సీపీ తెలిపారు. హైదరాబాద్‌కు చెందిన 15 వేల సిబ్బందితో పాటు బయటి నుంచి మరో 10 వేల మందిని రంగంలోకి దింపుతున్నట్లు తెలిపారు. సెప్టెంబర్ 16, 17 తేదీల్లో పెద్ద ఎత్తున విగ్రహాల నిమజ్జనం ఉందని, దీంతో ఈ రెండు రోజులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామన్నారు. 25 వేలమంది పోలీసులు దాదాపు 40 గంటల పాటు పహారా కాస్తారన్నారు. ప్రజలు, అధికారులు కూడా పోలీసులకు సహకరించాలని కోరారు.

## విశాఖలో రజనీకాంత్ సినిమా షూటింగ్... స్పాట్ కు సమీపంలో అగ్ని ప్రమాదం

- మొదటి పేజీ తరువాయి

షూటింగ్ జరుపుతుండడమే అందుకు కారణం.అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు. పోలీసులు ఈ ప్రమాదానికి దారితీసిన కారణాలను ఆరా తీస్తున్నారు.
రజనీకాంత్ ప్రధాన పాత్రలో లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'కూలీ' చిత్రంలో... టాలీవుడ్ కింగ్ నాగార్జున 'సైమన్' అనే పవర్ ఫుల్ గ్యాంగ్ స్టర్ పాత్ర పోషిస్తున్నారు. ఇటీవలే 'కూలీ' చిత్రం నుంచి నాగార్జున లుక్ విడుదల కాగా, రెస్పాన్స్ అదిరిపోయింది. 'కూలీ' చిత్రంలో శ్రుతి హాసన్, ఉపేంద్ర, సత్యరాజ్ తదితరులు నటిస్తున్నారు.

# చంద్రబాబు, వైఎస్‌తోనే కొట్లాడాం... రేవంత్ రెడ్డి ఓ చిట్టినాయుడు

- మొదటి పేజీ తరువాయి

కొట్లాడాం... రాజశేఖర రెడ్డితో కొట్లాడాం... కిరణ్ కుమార్ రెడ్డితో, రోశయ్యతోనూ కొట్లాడాం... ఇలా ఎంతోమందితో తలపడ్డాం. వాళ్లందరికంటే కూడా నువ్వు (రేవంత్ రెడ్డి) చాలా చిన్నోడివి. నువ్వు చిట్టినాయుడివి. చాలా చిన్నవాడివి.
మా భాషలో... హైదరాబాద్ భాషలో చెప్పాలంటే నీలాంటి వాడిని బుల్లబ్బాయ్ అంటాం... నీలాంటి బుల్లెబ్బాయిలను... చిట్టినాయుడులను చాలా మందిని చూశాం. ఏం ఫరక్ పడేది లేదు. వెంట్రుక కూడా పీకలేవు కానీ, నాలుగు రోజులు ఏదో పైశాచిక ఆనందం. ముఖ్యమంత్రి పదవిలో కూర్చున్నాను... నేనేదో పెద్దవాడిని అయ్యానని ఎగిరెగిరి పడుతున్నావ్.. కానీ రేవంత్ రెడ్డి అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. నీ దుష్టసంప్రదాయం నువ్వు పదవిలో నుంచి దిగిపోయాక నిన్ను వెంటాడుతుందని హెచ్చరిస్తున్నాను" అని మండిపడ్డారు.

**కౌశిక్ రెడ్డిని ఆలింగనం చేసుకున్న కేటీఆర్**

కౌశిక్ రెడ్డి ఇంటికి వెళ్లిన కేటీఆర్ ఆయనను ఆలింగనం చేసుకొని... ఆప్యాయంగా పలకరించారు. టైగర్ కౌశిక్ భాయ్ అంటూ సంబోధించారు. అనంతరం బైపాస్ సర్జరీ చేయించుకున్న కౌశిక్ రెడ్డి మామ కృష్ణారెడ్డిని పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# నయా స్ట్రాటజీతో జగన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ కాకినాడ, సెప్టెంబర్ 14:**

**రాజకీయాల్లో జగన్‌లా ఆలోచించడం వేరేవారికి సాధ్యం కాదు. ఇదే మా ఆయన రాజకీయ ప్రత్యర్థులు, సొంత పార్టీ నేతలు కూడా చెబుతుంటారు. చంద్రబాబు అనేక సందర్భాల్లో ఈ మాట చెప్పారు. ఎన్నికల్లో ఘోర ఓటమి తర్వాత వైసీపీ పనైపోయిందని అంతా అనుకున్నారు. కానీ.. జగన్ కొత్త స్ట్రాటజీతో ముందడుగు వేస్తున్నారు.ఇటీవల ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో జగన్ సారథ్యంలోని వైసీపీ ఘోర ఓటమిని చవిచూసింది.**



ఎవరూ ఊహించని ఫలితాల్ని వైసీపీ నేతలు చూశారు. 151 నుంచి 11 సీట్లకు వైసీపీ పడిపోయింది. దీంతో ఇక వైసీపీ పని అయిపోయింది.. ఆ పార్టీ మళ్లీ పైకి లేవడం కష్టం అని జగన్ రాజకీయ ప్రత్యర్థులు అనుకున్నట్టు వార్తలు వచ్చాయి. అటు వైసీపీ నేతలు, కేడర్ కూడా డీలా పడ్డారు. జగన్ కూడా డైలామాలో ఉన్నట్టు అనేక వార్తలు, విశ్లేషణలు వినిపించాయి. ఏపీలో తాజాగా కొన్ని ఘటనలు జరిగాయి. వాటి వెనక కారణాలు ఏమున్నా.. జగన్ మాత్రం తన స్టైల్‌లో ముందడుగు వేశారు. ఓటమి నుంచి తేరుకొని ప్రజల్లోకి వెళ్లారు. ఈ క్రమంలోనే మళ్లీ వైసీపీ కేడర్, నాయకుల్లో ఆశలు చిగురిస్తున్నాయి. ఎన్నికల తర్వాత కొందరు వైసీపీ నేతలపై దాడి జరిగింది. వాటిని ఖండించిన జగన్.. వినుకొండలో జరిగిన హత్యపై స్ట్రాంగ్‌గా రియాక్ట్ అయ్యారు. మృతుడి కుటుంబం సభ్యులను పరామర్శించేందుకు వినుకొండకు వెళ్లారు. అప్పుడు ప్రజల నుంచి ఊహించని స్పందన వచ్చిందితర్వాత జగన్ కడప పర్యటనకు వెళ్లారు. అక్కడ కూడా భారీ సంఖ్యలో జనం కనిపించారు. అటు గన్నవరం ఎయిర్‌పోర్ట్, బెంగళూరు ఎయిర్‌పోర్ట్.. ఇలా ఎక్కడికి వెళ్లినా జగన్‌ను చూడటానికి జనం భారీగా తరలివస్తున్నారు. ఇటీవల విజయవాడలో వరదలు సంభవించినప్పుడు జగన్ పర్యటించిన ప్రాంతంలోనూ జనాలు ఎక్కువగానే కనిపించారు. తాజాగా కాకినాడ జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లోనూ జగన్ పర్యటించారు. అక్కడా ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. ఎన్నికల సభలకు వచ్చినట్టు ప్రజలు వస్తున్నారని వైసీపీ నేతలు చెబుతున్నారు.జగన్ వెళ్లిన దగ్గరకు భారీ సంఖ్యలో ప్రజలు రావడంతో.. వైసీపీకి ఊపిరి పోసినట్టు అవుతోంది. వైసీపీ కేడర్‌కు ధైర్యం వస్తోంది. ఈ నేపథ్యంలో.. చాలా మంది నేతలు ఇప్పటికే వైసీపీ గోడ దూకుదామనే ప్లాన్‌లో ఉన్నారు. అలాంటి వారు ఈ క్రేజ్ చూసి ఆగిపోతున్నారనే టాక్ వినిపిస్తోంది. 'మళ్లీ మనం నిలబడతాం.. మళ్లీ గెలవగలుతాం' అనే కాన్ఫిడెన్స్ పెరుగుతోందని వైసీపీకి చెందిన ఓ మాజీ ఎమ్మెల్యే చెప్పారు. జగన్‌కు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి.. వైసీపీలో కొత్త చర్చ జరుగుతోంది. ఎన్నికల్లో ఏదో జరిగిందనే అనుమానం కలుగుతోందని ఏలూరు జిల్లాకు చెందిన మాజీ ఎమ్మెల్యే ఒకరు చెప్పారు.ప్రజా స్పందన ఇలాగే ఉంటే.. వేరే పార్టీలోకి వెళ్లడం వేస్ట్ అనే అభిప్రాయంలో ఉన్నామని వైసీపీ నేతలు చెబుతున్నారు. అయితే.. ఎన్నికల ఫలితాలు వచ్చాక కొన్ని రోజులు జగన్ కూడా డైలమాలో ఉన్నట్టు వార్తలు వచ్చాయి. ఈ స్థాయిలో ఓటమి పాలయ్యాక జగన్‌ను వైసీపీని ప్రజలు పట్టించుకుంటారా అని నేతల్లో అనుమానం ఉండేది. కానీ.. తాజాగా ప్రజల నుంచి వస్తున్న స్పందన చూశాక ఆ అభిప్రాయం మారుతోందని వైసీపీ నేతలు చెబుతున్నారు. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూశాక.. జగన్ కూడా కొత్త స్ట్రాటజీతో ముందుకెళ్లాలని నిర్ణయించుకున్నట్టు తెలుస్తోంది. కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా జగన్ కార్యాచరణ సిద్ధం చేసుకున్నట్టు సమాచారం2019 ఎన్నికలకు ముందు జగన్‌ను చంద్రబాబు లైట్‌గా తీసుకున్నారు. దాని ఫలితం 2019 అసెంబ్లీ ఎన్నికల్లో కనిపించింది. ఇప్పుడు కూడా కూటమికి భారీ విజయం దక్కడంతో.. జగన్‌ను లైట్‌గా తీసుకుంటున్నట్టు కనిపిస్తోందని కొందరు టీడీపీ నేతలు చెబుతున్నారు. జగన్‌ను లైట్‌గా తీసుకుంటే.. ఇక తమ పార్టీ సంగతి అంతేనని ఓ టీడీపీ నేత వ్యాఖ్యానించారు.

### పార్టీ మారే వారిని లైట్ గా తీసుకున్న జగన్

రాజకీయాల్లో జగన్ స్టైలు వేరు. పెద్ద పెద్ద నేతలు పార్టీని స్థాపించి అధికారం చేపట్టారు. అలాంటి నేతలు కూడా తమ పార్టీ వారు వేరే పార్టీలోకి వెళ్తుంటే దూతలను పంపి బుజ్జగించే ప్రయత్నం చేస్తారు. కానీ.. జగన్ మాత్రం అలా కాదు. వెళ్లే వారిని వెళ్లనివ్వండి.. నో ప్రాబ్లం అని లైట్ తీసుకుంటున్నారు. అందుకు ఇటీవల జగిరిన ఘటనలే ఉదాహరణ. జగన్ పార్టీ పెట్టినప్పటి నుంచి తనతో నడిచిన వారు పార్టీకి రాజీనామా చేస్తున్నా.. జగన్ కేర్ చేయడం లేదు.2019లో జగన్ 151 మంది ఎమ్మెల్యేల బలంతో అధికారం చేపట్టారు. కొన్నాళ్లు బాగానే ఉన్నా.. ఎన్నికలు ఇంకో ఏడాది ఉండనగా.. జంపింగ్‌లు స్టార్ట్ అయ్యాయి. అప్పుడు కూడా వేరే పార్టీల్లోకి వెళ్లేవారిని జగన్ ఆపలేదు. 'ఇష్టం ఉంటే ఉండండి.. లేకపోతే వెళ్లిపొండి' అని ఖరాఖండిగా చెప్పేశారు. ఉండవల్లి శ్రీదేవి, కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డిలు అందుకు ఉదాహరణ. ఇప్పుడు అధికారం కోల్పోయాక కూడా కీలక నేతలు పార్టీని వీడుతున్నారు. ఇప్పుడు కూడా జగన్ ఇదే వైఖరితో ఉన్నారు.లీడర్లు పోయినా పరవాలేదు.. క్యాడర్ తన వెంటే ఉందని జగన్ బలంగా నమ్ముతున్నారు. ఏ నియోజకవర్గంలో అభ్యర్థి ఎవరైనా.. తనను చూసే ప్రజలు ఓట్లు వేస్తారని జగన్ భావిస్తారు. అందుకే ఎంత పేరున్న నేతలు పార్టీని వీడినా.. అక్కడ ఇంకో లీడర్‌ను తయారుచేస్తానని జగన్ చెబుతుంటారు. అందుకే పార్టీని వీడుతున్న వారిని జగన్ ఆపబోరని ఆయన సన్నిహితులు చెబుతుంటారు. జగన్ ధైర్యం.. జగన్ నమ్మకం క్యాడర్, ప్రజలేనని.. నాయకులు కాదని వైసీపీ నేతలు చెబుతున్నారు.రాజకీయాల్లో చంద్రబాబుకు, జగన్‌కు చాలా తేడా ఉంది. ముఖ్యంగా నేతలు పార్టీని వీడే సమయంలో ఇద్దరి వైఖరి వేరేలా ఉంటుంది. ఎన్నికల ముందు విజయవాడ ఎంపీగా ఉన్న కేశినేని నాని టీడీపీకి రాజీనామా చేస్తారనే ప్రచారం జరిగింది. అప్పుడు వెంటనే స్పందించిన చంద్రబాబు.. రాష్ట్రస్థాయి నేతలను కేశినేని నాని వద్దకు పంపి బుజ్జగించే ప్రయత్నం చేశారు. కానీ.. జగన్ మాత్రం ఆ పని చేయడం లేదు. జగన్‌కు అత్యంత సన్నిహితంగా ఉన్న ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ వంటివాళ్లు పార్టీని వీడతారని ప్రచారం జరిగినా జగన్ పెద్దగా పట్టించుకోలేదని వైసీపీ నేతలు చెబుతున్నారు.తాజాగా.. జగన్ బంధువు, పార్టీలో కీలకంగా వ్యవహరించిన బాలినేని శ్రీనివాస్ రెడ్డి కూడా పార్టీని వీడటానికి సిద్ధమయ్యారు. ప్రకాశం జిల్లాలో ఆయన పార్టీకి పెద్ద దిక్కుగా ఉన్నారు. అలాంటి నేత బయటకు వెళ్తారని తెలిసినా జగన్ కనీసం బుజ్జగించే ప్రయత్నం చేయలేదని సమాచారం. 'వెళ్లాలనే ఉద్దేశం ఉన్నవారు ఎప్పుడైనా వెళ్తారు.. నాకు నాతో ఉండేవారు మాత్రనే కావాలి. నాతో ఉండాలనుకునే వారు ఎప్పుడూ నాతోనే ఉంటారు' అని జగన్ పార్టీ నేతలతో చెప్పినట్టు తెలిసింది.పార్టీ నుంచి ఎంత మంది నేతలు వెళ్లినా.. వెళ్తున్నా.. జగన్ నుంచి కొన్ని మాటలు ఎక్స్‌పెక్ట్ చేయలేమని వైసీపీ నేతలు చెబుతున్నారు. 'వద్దన్నా.. ప్లీజ్.. వెళ్లకండి' వంటి మాటలు జగన్ డిక్షనరీలో లేవని వైసీపీ క్యాడర్ అంటోంది. ఇప్పుడు వెళ్లిన నేతలు మళ్లీ ఎన్నికల సమయానికి తమ పార్టీలోకే వస్తారని వైసీపీ క్యాడర్ ధీమా వ్యక్తం చేస్తోంది. అలాంటి వారిని మళ్లీ పార్టీలోకి తీసుకోవద్దని కార్యకర్తలు జగన్‌ను కోరుతున్నారు.

## వివేక మర్డర్ కేసులో అనుమానితుల మృతులు



**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ కడప, సెప్టెంబర్ 14:**ఏపీలో వైఎస్ అభిషేక్ రెడ్డి అనారోగ్యంపై టీడీపీ చేసిన ఓ ట్వీట్ పై అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య వివాదం రాజుకుంది. మాజీ మంత్రి వైఎస్ వివేకా హత్య గురించి విషయాలు తెలిసిన వారంతా ఒక్కొక్కరు అనుమానాస్పదంగా మరణిస్తున్నారని టీడీపీ ఓ ట్వీట్ చేసింది. గొడ్డలిపోటును గుండెపోటుగా చిత్రీకరించిన ఒక్కక్కరూ అనుమానాస్పదంగా మృతి చెందుతున్నారని ఆరోపించింది. అంతుపట్టని అనారోగ్యానికి గురవుతున్నారని పేర్కొంది. గొడ్డలి పోటు రహస్యాలు తెలిసిన ఒక్కొక్కరి కథ విషాదాంతంగా ముగుస్తున్నదని ఆరోపించింది. నాడు జగన్ మామ గంగిరెడ్డి.. నేడు అభిషేక్ రెడ్డి.. అంతేనా? అంటూ ట్వీట్ చేసింది.టీడీపీ ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస రావు ఇదే కోణంలో మాట్లాడారు. మాజీ సీఎం వైఎస్ జగన్ జైలుకెళ్లి మరీ నందిగం సురేశ్‌ను పరామర్శించాడని, అదే.. ఆయనకు తమ్ముడి వరుస అయ్యే, ఆయన కోసం పని చేసిన, ఆయన ఇబ్బందుల్లో ఉన్నప్పుడు వెంట నిలబడ్డ డాక్టర్ వైఎస్ అభిషేక్ రెడ్డి చావు బతుకుల్లో ఉన్నా.. ఎందుకు జగన్ పరామర్శించలేదని అడిగారు. హైదరాబాద్‌లోని సిటీ న్యూరో హాస్పిటల్‌లో ఐదు రోజులుగా అభిషేక్ రెడ్డి కోమాలో ఉన్నమాట నిజం కాదా? అని ప్రశ్నించారు. జగన్ కుటుంబ సభ్యులంతా అభిషేక్ రెడ్డి కోసం హైదరాబాద్ వెళ్లారని వివరించారు. అదే వైఎస్ జగన్ లేదా.. ఆయన భార్య భారతి పరామర్శించారా? అంటూ ప్రశ్నించారుకాగా, ఈ ఆరోపణలను వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ట్విట్టర హ్యాండిల్ ఖండించింది. బుద్ధిలేనితనంతో తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీకి బ్రాండ్ అంబాసిడర్‌గా టీడీపీ ట్విట్టర్ హ్యాండిల్ మారిందని రివర్స్ ఫైర్ అయింది. ఇవి ఏ కుటుంబంలో జరిగాయో చెప్పగలవా? అంటూ కౌంటర్‌గా ఆరోపణలు చేసింది. మామకు వెన్నుపోటు పొడిచి ఆయన మానసిక క్షోభతో మరణించేలా చేశారని పేర్కొంది. బావ మరిదికి మెంటల్ సర్టిఫికేట్ ఇప్పించి.. హత్యాయత్నం నుంచి కేసు తప్పించారని ఆరోపించింది. తమ్ముడిని గొలుసులతో కట్టేశారని, ఇప్పటికీ బయటకు రానీయకుండా చేస్తున్నారని పేర్కొంది. ఆ కుటుంబంలోనే ఒక మహిళ ఉరివేసుకుని బలవన్మరనానికి పాల్పడితే ఆ స్టోరీని సైలెంట్‌గా ఖతం చేసేశారని ఆరోపించిందిఇక అభిషేక్ రెడ్డి అనారోగ్యం గురించి వైసీపీ స్పందిస్తూ.. అభిషేక్ రెడ్డి ఆరోగ్యంపై ఎప్పటికప్పుడు వైఎస్ జగన్ ఆరా తీస్తున్నారని వివరించింది. అభిషేక్ రెడ్డి మెల్లిగా కోలుకుంటున్నారని తెలిపింది. టీడీపీ దిగజారుడు రాజకీయాలు చేస్తున్నదని విమర్శలు చేసింది.

## జగన్‌నే ఎక్కువ టార్గెట్ చేస్తున్న షర్మిల

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 14:** ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిలకు ప్రసంగాల్లో ఆమెదైన శైలి ఉంది. కొన్ని సార్లు ఆమె ప్రసంగాలు మిమార్స్ కు కావాల్సింత పని కల్పిస్తూంటాయి. పాదయాత్ర అంటే పాదాలపై నడిచే యాత్ర .. రెయినీ సీజన్ అంటే వర్షాలు పడే సీజన్ అనే నేరేటివ్స్ వైరల్ అవుతూ ఉంటాయి. కానీ ఆమె ప్రభుత్వంపై కానీ.. వైసీపీపై కానీ.. జగన్ పై కానీ విమర్శలు చేయడంలో ప్రత్యేకత చూపిస్తారు. ఇటీవలి కాలంలో ఆమె ప్రభుత్వం కన్నా వైసీపీ అధినేత జగన్ నే ఎక్కువ టార్గెట్ చేస్తున్నారు. ప్రభుత్వాన్ని విమర్శించే ముందు జగన్ అంత అంత కంటే ఘోరం చేశారని ప్రజలకు గుర్తు చేస్తున్నారు. వరద బాధిత ప్రాంతాల్లో పర్యటించిన షర్మిల ప్రభుత్వానికి కొన్ని విజ్ఞప్తులు చేశారు. గత సీఎం జగన్ లా రైతులకు అన్యాయం చేయవద్దన్నారు. షర్మిల విమర్శల్లో ప్రభుత్వానికి డిమాండ్లు ఉంటాయి. కానీ జగన్ పై విమర్శలు ఉంటున్నాయి. ఆయన ఐదేళ్ల కాలంలో అత్యంత దుర్భరమైన పాలనను ప్రతి అంశంలో అందించారని.. ప్రజలను అష్టకష్టాలు పెట్టారని గుర్తు చేయడానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. సాధారణంగా అయితే ప్రతిపక్ష పార్టీలు ప్రభుత్వంపైనే విమర్శలు చేస్తాయి. కానీ షర్మిల వైసీపీని.. ఆ పార్టీ అధినేతను టార్గెట్ చేసుకుంటున్నారు. అందుకే.. వైసీపీ నేతలకు షర్మిల రాజకీయం కాస్త ఇబ్బందికరంగా మారుతోంది. తమను ఎందుకు టార్గెట్ చేస్తున్నారని ఆమె టీడీపీతో చేతులు కలిపారని విమర్శలు కూడా చేస్తూంటారు. షర్మిల రాజకీయ విమర్శల వెనుక ప్రత్యేకమైన వ్యూహం ఉందని రాజకీయవర్గాలు అంచనా వేస్తున్నాయి. వైసీపీని, జగన్ ను ఎంత బలహీన పరిస్తే తాను అంత బలపడతానని తెలుసు కాబట్టి చాన్స్ ఇవ్వడం లేదని చెబుతున్నారు. ఏ విషయంలో అయినా జగన్ ను ఆమె ఏ మాత్రం సహించడం లేదు. ఎప్పుడు ఏ సమస్య మీద మాట్లాడినా జగన్ మోహన్ రెడ్డిలా మోసం చేయకండి.. జగన్ మోహన్ రరెడ్డిలా వదిలేయకండి.. అని చెబుతూ హైలెట్ అవుతున్నారు. షర్మిల మాటలను డీకోడ్ చేస్తే...వైసీపీ హయాంలో ఘోరమైన పాలన చేశారని.. అందుకే ఆ పార్టీ గురించి అసలు ఆలోచించవద్దని ప్రజలకు సందేశం ఇస్తున్నట్లుగా ఉంటుంది. షర్మిల ముందు ముందు తన రాజకీయ వ్యూహాలకు మరింత పదును పెట్టే అవకాశం ఉంది. జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ కు దగ్గరయ్యే ప్రయత్నాలు చేస్తున్నారని ఆమె గట్టిగా నమ్ముతున్నారు. జగన్ కాంగ్రెస్ కు దగ్గర అయితే షర్మిల ఎక్కువ ఇబ్బంది పడతారు. సోదరుడితో వచ్చిన విభేదాల వల్లనే రాజకీయంగా వేరు అయ్యారు. ఇప్పుడు మళ్లీ కలిసి పని చేసే అవకాశం ఉంది. పాత వివాదాలన్నీ సెటిల్ చేసుకున్నా.. సరే తన రాజకీయ భవిష్యత్ ను త్యాగం చేసేందుకు షర్మిల సిద్ధంగా ఉండే అవకాశం ఉండదు. అందుకే జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ వైపు రాకుండా ఉండేందుకు మరింత ఎక్కువగా ఎదురుదాడి చేస్తున్నారని భావిస్తున్నారు. వచ్చే రెండు, మూడేళ్లలో జగన్ కేసులు ఓ కొలిక్కి వస్తాయని.. తర్వాత వైసీపీ పరిస్థితి మరింత దిగజారిపోతుందని చెబుతున్నారు. అదే జరిగితే.. బలపడేది కాంగ్రెస్ పార్టీనే కదా అనేది ఆమె ఉద్దేశం కావొచ్చని చెబుతున్నారు.

## 528 కోట్ల ఆదాయంతో బెజవాడ రైల్వే స్టేషన్

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 14:** దేశంలోనే విజయవాడ రైల్వే స్టేషన్ కు ప్రత్యేకమైన గుర్తింపు ఉంది. భారీగా రైళ్లు, ఆదాయం ఉండే స్టేషన్ విజయవాడ. దేశంలోని అన్ని కీలక ప్రాంతాలకు విజయవాడ నుంచి రైళ్లు ఉంటాయి. ఈ విజయవాడ రైల్వే స్టేషన్ కొత్తగా మరో ఘనతను సాధించింది. ఔఉ-1హోదాను సాధించింది. విజయవాడ రైల్వే స్టేషన్ ఆదాయం ఎంతో తెలుసా..అక్షరాలా 528 కోట్లు. ఆంధ్ర ప్రదేశ్ లో తమ పరిధి లోని రైల్వే స్టేషన్ లలో ఇంత ఆదాయం వేరే ఏ స్టేషన్ కూ లేదు. ఈ విషయాన్ని దక్షిణ మధ్య రైల్వే లోని విజయవాడ డివిజనల్ మేనేజర్ నరేంద్ర పాటిల్ తెలిపారు. ఆదాయం ఐదువందల కోట్లు దాటడంతో విజయవాడ రైల్వే స్టేషన్ కు ప్రతిష్ఠాత్మక ఔఉ -1 హోదా లభించింది. దక్షిణ మధ్య రైల్వే లో ఇంతకుముందు సికింద్రాబాద్ స్టేషన్ కు మాత్రమే ఈ హోదా ఉండేది. విశాఖ పట్నం రైల్వే స్టేషన్ కు కూడా ఈ హోదా లభించింది అనీ అయితే అది ఈస్ట్ కోస్ట్ రైల్వే జోన్ లోనికి వస్తుంది అని రైల్వే శాఖ తెలిపింది.ఔఉ-1 కేటగిరీ లో చేరాలంటే ఒక ఆర్థిక సంవత్సరం లో కనీసం 500 కోట్ల ఆదాయం లేదా రెండు కోట్ల మంది ప్రయాణికుల రాకపోకలు ఒక రైల్వే స్టేషన్ లో నమోదు కావాలి. అప్పుడే ఔఉ -1 ( నాన్ సబర్బన్ గ్రూప్ ) కేటగిరీ ఇస్తారు. ఈ విధానాన్ని 2017-18 లో ప్రవేశ పెట్టారు. అయితే విజయవాడ రైల్వే స్టేషన్ కొద్దిలో ఔఉ -1 కేటగిరీ కోల్పోయి ఔఉ 2 కేటగిరీ లోనే ఉండిపోయింది. ఐదేళ్ళ తర్వాత అంటే 2023-24 ఆర్థిక సంవత్సరం లో మాత్రం ఏకంగా 528 కోట్ల ఆదాయం తో పాటు కోటీ అరవై ఎనిమిది లక్షల మంది ప్రయాణికుల రాకపోకలు నమోదు కావడం తో తాజాగా ఔఉ -1 కేటగిరీ నీ పొందింది. దేశం మొత్తం మీద కేవలం 28 రైల్వే స్టేషన్ లకు మాత్రమే ప్రస్తుతం ఈ హోదా ఉందని విజయవాడ నరేంద్ర పాటిల్ చెప్పారు. దక్షిణ మధ్య రైల్వే లో సికింద్రాబాద్ తర్వాత ఔఉ-1 హోదా సాధించిన రెండవ స్టేషన్ విజయవాడ రైల్వే స్టేషన్ గుర్తింపు పొందింది. ఉత్తమసేవలు, ప్రయాణికుల సంతృప్తితో మెరుగైన ఫలితాలు సాధిం?చరు. భారతదేశంలోని ఉత్తర, పశ్చిమ ఉ తూర్పు భాగాలకు భౌగోళికంగా వ్యూహాత్మక స్థానంగా విజయవాడ ఉంటుంది. దేశంలోని అన్ని ప్రాంతాలు ఒకదానితో మరొకటి అనుసంధానానికి గేట్‌వేగా విజయవాడ రైల్వే స్టేషన్ గుర్తింపు పొందింది. భారతీయ రైల్వేలలో అత్యంత రద్దీగా ఉండే జంక్షన్‌లలో ఒకటిగా ఘనమైన చరిత్ర విజయవాడకు ఉంది. విజయవాడ స్టేషన్ గుండా డైలీ..వీక్లీ ట్రైన్స్ అన్నీ కలిపి ప్రతీ రోజూ 250 రైళ్లు 70 వరకూ గూడ్స్ ట్రైన్ లూ రాకపోకలు సాగిస్తుంటాయి. దేశం లోని నార్త్,సౌత్,ఈస్ట్ భాగాలకు కేంద్రంగా విజయవాడ రైల్వే స్టేషన్ సేవలు అందిస్తుంది. అలాగే " దివ్యాంగ జన ఫ్రెండ్లీ స్టేషన్ " గా కూడా విజయవాడ రైల్వే స్టేషన్ గుర్తింపు పొందింది. వారికోసం ప్రత్యేక లిఫ్ట్ లు, ఎస్కలేటర్స్, వీల్ చైర్లు, మెడికల్ ఫెసిలిటీస్ ఉన్నాయఔఱ -1 కేటగిరీ వల్ల స్టేషన్ అభివృద్ధికి అదనపు బడ్జెట్ హైఫై వసతులు, డిమాండ్ కు తగినన్ని కొత్త రైళ్లు కేటాయింపు లాంటి ప్రయోజనాలు ఉంటాయి. ఏపీలో అతిముఖ్యమైన రైల్వే స్టేషన్ గా ఉన్న విజయ వాడ స్టేషన్ డెవలప్ మెంట్ కు ఈ కేటగిరీ రావడం చాలా అవసరం అని ఆఖీఓ నరేంద్ర పాటిల్ చెప్పారు.

## బాలినేనికి బుజ్జగింపులు




**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ ఒంగోలు, సెప్టెంబర్ 14:** ఏపీ రాజకీయాల్లో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి హాట్‌టాపిక్ మారారు. వైసీపీ అధిష్టానంతో విభేదించి పార్టీని వీడేందుకు సిద్ధమయ్యారనే ప్రచారం కాకరేపుతోంది. నేడో రేపో పార్టీ మారతారని జోరుగా టాక్ నడుస్తోంది. అంతేకాదు.. పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతున్నా బాలినేని ఖండించకపోవడంతో ఊహాగానాలకు మరింత ఊతమిచ్చినట్లు అవుతోంది. దాంతో.. బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్పడం ఖాయమని కామెంట్స్ తెరపైకి వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే.. బాలినేనిని బుజ్జగించేందుకు వైసీపీ ముఖ్యనేతలు రంగంలోకి దిగారు. హైదరాబాద్‌లో ఉన్న బాలినేని ఇంటికి మాజీ మంత్రి విడుదల రజినీతో పాటు కీలక నేతలు వచ్చి.. ఆయన్ను బుజ్జగించే ప్రయత్నం చేశారు. పార్టీ మారొద్దని విజ్ఞప్తి చేసినట్లు తెలుస్తోంది.హైదరాబాద్‌లోనే ఒంగోలుకు చెందిన పలువురు ముఖ్యనేతలతో బాలినేని భేటీ అయ్యారు. ఈ సమావేశానికి ఒంగోలు వైసీపీ కార్పొరేటర్లు హాజరు కాగా.. పార్టీ మారే అంశంపై సమాలోచనలు చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ఇప్పటికే అనుచరులు, కార్యకర్తలతో బాలినేని వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. అటు.. రజినీ సారథ్యంలో వైసీపీ ముఖ్య నేతలు రావడం.. ఇటు.. వరుస భేటీలతో బాలినేని పార్టీ మార్పు ప్రచారానికి మరింత ప్రాధాన్యత సంతరించుకుంది. వాస్తవానికి.. బాలినేని ఎప్పటినుంచో అసంతృప్తిగా ఉన్నారు. గత జగన్ ప్రభుత్వంలో.. రెండోసారి విస్తరణలో మంత్రి పదవి నుంచి తొలగించడం.. గత ఎన్నికల్లో ఒంగోలు ఎంపీ సీటు నిర్ణయం సహా జిల్లా ఇన్‌చార్జ్ బాధ్యతలు చెవిరెడ్డికి ఇవ్వడం.. ఆ తర్వాత.. వైసీపీ ఘోరంగా ఓటమి పాలవడంతో బాలినేని పార్టీ మారబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇదిలావుంటే.. బాలినేని వైసీపీకి గుడ్ బై చెప్తే.. ఆ తర్వాత ఏ పార్టీలో చేరతారనే అంశంపైనా చర్చలు జోరుగా సాగుతున్నాయి. ప్రస్తుతం.. ఏపీలో అధికారంలోనున్న కూటమి పార్టీల్లో ఏ పార్టీలో జాయిన్ అవుతారనేది ఆసక్తి రేపుతోంది.బాలినేని పార్టీమార్పు ప్రచారంపై ఎన్నికల్లో ఆయన ప్రత్యర్థి, టీడీపీ ఎమ్మెల్యే.. దామచర్ల జనార్ధన్ స్పందించారు. బాలినేని చెప్పేదొకటి.. చేసేదొకటని.. వయసు రీత్యా ఆయన ఇంట్లో కూర్చుంటే బాగుంటుందన్నారు. ఎన్నికల ముందు కూడా ఇలానే పార్టీ మారతనని బాలినేని ప్రచారం చేశారని తెలిపారు.

# లండన్ టూరుకు జగన్ బ్రేక్ నా...





**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ గుంటూరు, సెప్టెంబర్ 14:** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి లండన్ పర్యటనపై ఇంకా స్పష్టత లేదు. షెడ్యూల్ ప్రకారం ఆయన మూడో తేదీన లండన్ కు వెళ్లాల్సి ఉంది. లండన్ లో ఉన్న తన కుమార్తెల్లో ఒకరి పుట్టిన రోజు వేడుకలకు వెళ్లేందుకు సీబీఐ కోర్టు నుంచి పర్మిషన్ తీసుకున్నారు. 25వ తేదీ వరకూ ఆయనకు లండన్ లో పర్యటించేందుకు కోర్టు అనుమతి ఇచ్చింది. ఈ మేరకు వెళ్లేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు కానీ అనూహ్యంగా పాస్ట్ పోర్టు సమస్య వచ్చి పడింది. సీఎంగా ఉన్నప్పుడు లభించిన డిప్లొమాటిక్ పాస్ పోర్టు రద్దు కావడతో జనరల్ పాస్ పోర్టు కోసం దరఖాస్తు చేసుకున్నారు. సీబీఐ కోర్టు ఆయనకు ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే ఆయనపై విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో ప్రస్తుత మంత్రి పొంగూరు నారాయణ... గతంలో ఓ పరువు నష్టం కేసు దాఖలు చేశారు. అది విచారణలో ఉంది. ఈ కారణంగా పాస్ పోర్టు కోసం ఎన్వోసీ కావాలంటే.. కోర్టుకు హాజరై పూచికత్తు సమర్పించాలని..అలాగే పాస్ పోర్టును ఏడాదికి మాత్రమే ఇవ్వాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అయితే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి ఈ ఆదేశాలు నచ్చలేదు. ఆయన హైకోర్టులో పిటిషన్ వేశారు. జగన్ పిటిషన్ పై విచారణ జరిపిన హైకోర్టు గత బుధవారం తీర్పు వెలువరించింది. జగన్మోహన్ రెడ్డికి ఐదేళ్ల పాటు పాస్ పోర్టు ఇచ్చేందుకు అంగీకరించింది. అయితే ఆయన ఇందు కోసం స్వయంగా ప్రజా ప్రతినిధుల కోర్టుకు వెళ్లి రూ. ఇరవై వేల రూపాయల పూచీకత్తును సమర్పించాల్సిందేనని స్పష్టం చేసింది. ఈ విషయంలో మినహాయింపు ఇవ్వలేమని తెలిపింది.అయినా జగన్మోహన్ రెడ్డికి కోర్టుకు వెళ్లి పూచికత్తు సమర్పించలేదు. దీంతో పాస్ పోర్టు అంశం తేలలేదు. ఇప్పుడు వరద ప్రాంతాల పర్యటనలకు వెళ్లారు. జగన్ కు కోర్టుకు వెళ్లి పూచికత్తు సమర్పించడం ఇష్టం లేదని అందుకే వెళ్లలేదని వైసీపీ వర్గాలు చెబుతున్నాయి. కుమార్తె పుట్టిన రోజు కూడా ముగిసిపోయినందున ఇప్పుడు లండన్ కు వెళ్లాల్సిన అవసరం లేదని..పైగా కోర్టు ఇచ్చిన గడువులో సగం రోజులు పూర్తయిపోయాయని.. ఒక వేళ వెళ్లినా ఎక్కువ రోజుల ఉండలేరు కాబట్టి..మరోసారి కోర్టు పర్మిషన్ తీసుకోవాల్సి ఉంటుంది. అందుకే లండన్ పర్యటనను జగన్ ఇప్పటికి అయితే జగన్ వాయిదా వేసుకున్నారని తర్వాత పాస్ పోర్టు సమస్య పరిష్కారం అయిన తర్వాత మరోసారి కోర్టుకు విజ్ఞప్తి చేసుకుని వెళ్తారని అంటున్నారు. పార్టీ కార్యాలయంలో రోజూ నేతలతో సమావేశమవుతున్న జగన్ జిల్లాల అధ్యక్షుల్ని నియమించేందుకు కసరత్తు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లాల అధ్యక్ష బాధ్యతల్ని సీనియర్లకు ఇవ్వాలని అనుకుంటున్నారు.

# జనసేన గూటకి సామినేని..?

**స్టాఫ్ రిపోర్టర్ పెన్‌పవర్ విజయవాడ, సెప్టెంబర్ 14:** వైసీపీలో కీలక నేతలు ఒక్కొక్కరుగా తప్పుకుంటున్నారు. ఇప్పటికే మాజీ మంత్రులు ఆళ్ల నాని, మోపిదేవి వెంకటరమణ, మాజీ ఎమ్మెల్యేలు మద్దాల గిరి, కిలారి రోశయ్య, పెండెం దొరబాబు రాజీనామాలు చేశారు. ఇక నేడే రేపో మాజీ మంత్రి బాలినేని బైబై చెప్పేస్తారని ఊహాగానాలు వినిపిస్తుండగా, తాజాగా మరో పేరు తెరపైకి వచ్చింది. ఎన్నికల్లో ఓటమి తర్వాత నైరాశ్యంలో కూరుకుపోయిన వైసీపీకి షాక్‌నిస్తూ ఉమ్మడి కృష్ణా జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎమ్మెల్యే సామినేని ఉదయభాను కూడా ఫ్యాన్ పార్టీకి గుడ్ బై చెప్పే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. గత ప్రభుత్వంలో విప్‌గా పనిచేసిన ఉదయభాను మంత్రి పదవి రాలేదని చాలా కాలంగా అసంతృప్తితో ఉన్నారంటున్నారు. ఎన్నికల్లో ఓటమి తర్వాత ఇక పార్టీ కోలుకుంటుందా? లేదా? అన్న టెన్షన్‌తో పక్క చూపులు చూస్తున్నట్లు చెబుతున్నారు.1999లో తొలిసారి ఎమ్మెల్యేగా గెలిచిన ఉదయభాను మొత్తం మూడు సార్లు శాసనసభ్యుడిగా సేవలు అందించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్‌కు అత్యంత సన్నిహితుడైన ఉదయభాను?. వైఎస్ మరణాంతరం వైసీపీలో చేరారు. ఆ పార్టీ ఆవిర్భావం నుంచి అధినేత జగన్‌తోనే ఉన్నారు. గత ప్రభుత్వంలో జగన్ తనను మంత్రి చేస్తారని ఆశించారు ఉదయభాను. తొలి విడతలో దక్కపోయినా, రెండో విడతలోనైనా మంత్రి పదవి ఇస్తారని కలలు కన్నారట? కానీ, కృష్ణా జిల్లాలో తనకంటే జూనియర్లకు.. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవినిచ్చిన జగన్ తనను పట్టించుకోలేదనే అసంతృప్తిలో కొంతకాలంగా పార్టీపై వ్యతిరేకత పెంచుకున్నట్లు చెబుతున్నారు. గత ఎన్నికల్లో కూడా తప్పనిసరి పరిస్థితుల్లో వైసీపీలో కొనసాగి పోటీ చేయాల్సి వచ్చిందంటున్నారు. ఎన్నికలకు ముందే పార్టీ మారిపోదామనే ఆలోచన చేసినా కుదరలేదని, ఇక ఆలస్యం చేయడం నష్టమనే ఆలోచనలో ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది.ప్రస్తుతం జగ్గయ్యపేట నియోజకవర్గ రాజకీయ పరిణామాలు పరిశీలిస్తే? ఉదయభాను వైసీపీని వీడటం ఖాయమనే వాదనే వినిపిస్తోంది. ఆయన ముఖ్య అనుచరులు అంతా వైసీపీని వీడి టీడీపీలో చేరిపోయారు. ప్రధానంగా జగ్గయ్యపేట మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతోపాటు 18 మంది కౌన్సిలర్లు మంత్రి లోకేశ్ సమక్షంలో టీడీపీలో చేరారు. ఈ సమయంలో ఉదయభాను కూడా వైసీపీని వీడతారని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య వ్యాఖ్యానించారు. దీంతో ఉదయభానుపై ఊహాగానాలకు బలం చేకూరినట్లైంది. ఇక ఉదయభాను నిజంగా వైసీపీని వీడతారా? ఒక వేళ వైసీపీకి బైబై చెప్పేస్తే ఏ పార్టీలో చేరతారనేది ఆసక్తి రేపుతోంది. టీడీపీలో ఎమ్మెల్యే సీటు ఖాళీ లేకపోవడం, ఆ స్థానంలో బలమైన నేత ఉండటంతో ఉదయభాను ప్రత్యామ్నాయంగా జనసేన వైపు చూస్తున్నట్లు చెబుతున్నారు.మెగాస్టార్ చిరంజీవితో ఉదయభానుకి మంచి సంబంధాలు ఉన్నాయంటున్నారు. పైగా ఇద్దరూ ఒకే సామాజికవర్గం కావడంతో ఉదయభాను జనసేనలో చేరే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే జనసేనాని, డిప్యూటీ సీఎం పవన్‌తో సంప్రదింపులు జరుగుతున్నట్లు చెబుతున్నారు. అన్నీ అనుకున్నట్లు జరిగితే త్వరలోనే ఉదయభాను జనసేనలోకి ఎంట్రీ ఇస్తారని అంటున్నారు. ఇక ఆయనకు జనసేనలో సముచిత స్థానం కల్పిస్తారనే టాక్ కూడా వినిపిస్తోంది. సమర్థుడు, సీనియర్ అన్న కారణంగా ఉదయభానుకు జనసేన ఎన్‌టీఆర్ జిల్లా అధ్యక్ష పదవి ఇస్తారని అంటున్నారు. వైసీపీకి రాజీనామా చేయకుండానే జనసేనలో ఆయనకు పదవులు రిజర్వు కావడం పొలికల్ సర్కిల్స్‌లో చర్చకు దారితీస్తోంది.

# భారత బౌలింగ్ కోచ్‌గా అవకాశం దక్కడంపై తొలిసారి స్పందించిన మోర్నీ మోర్కెల్

### ఫోన్ ముగిశాక సంతోషంలో 5 నిమిషాలపాటు కూర్చుండిపోయానని వెల్లడి

### మొదట తనలో తాను ఎంజాయ్ చేశానన్న దక్షిణాఫ్రికా మాజీ దిగ్గజం

### ఈ విషయం తొలుత తండ్రికి చెప్పానని వెల్లడి



భారత పురుషుల క్రికెట్ జట్టు బౌలింగ్ కోచ్‌గా దక్షిణాఫ్రికా పేస్ దిగ్గజం మోర్నీ మోర్కెల్ ఇటీవలే బాధ్యతలు స్వీకరించాడు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సారథ్యంలోని సహాయక కోచింగ్ సిబ్బందిలో ఒకడిగా సెప్టెంబరు 1న టీమిండియాతో కలిశాడు. తన కెరీర్‌లో ప్రత్యేక మైలురాయిగా నిలిచిపోనున్న ఈ సందర్భంపై మోర్కెల్ భావోద్వేగంగా స్పందించాడు. భారత జట్టు బౌలింగ్ కోచ్‌గా ఎంపికైనట్టు సమాచారం తెలిపిన ఫోన్ కాల్ ముగిశాక 5 నిమిషాలపాటు దాని గురించే ఆలోచిస్తూ కూర్చుండిపోయానని మోర్కెల్ వెల్లడించాడు. "ఆ తర్వాత మొదట మా నాన్నకు ఫోన్ చేశాను. నేను నా భార్య దగ్గరకు కూడా వెళ్లలేదు. సాధారణంగా తొలుత భార్యకే చెప్పాలని అంటుంటారు. కానీ నేను మా నాన్నతో మాట్లాడాను. కొన్నేళ్లుగా క్రికెట్ అభిమానిగా ఉన్న ఆయనకు ఏం జరగబోతోందనేది తెలుస్తుందనేది నా ఉద్దేశం. అందుకే ఆయనకు చెప్పాను. అది నాకు చాలా ప్రత్యేకమైన క్షణం" అని మోర్కెల్ వెల్లడించాడు. "దాదాపు 5 నుంచి 7 నిమిషాల పాటు నేనొక్కడినే ఎంజాయ్ చేశాను. ఆ తర్వాత కుటుంబ సభ్యులతో పంచుకున్నాను. మంచి అవకాశం అని చెప్పాను. అన్నీ గడిచిపోయి ఇప్పుడు ఇక్కడ ఉన్నాను" అని అతడు ఆనందం వ్యక్తం చేశాడు.

ఈ అవకాశం కేవలం తనకు వృత్తిపరమైన విజయం మాత్రమే కాదని, తన కుటుంబానికి కూడా గర్వకారణమని వ్యాఖ్యానించాడు. ఇందుకు సంబంధించిన వీడియోను బీసీసీఐ సోషల్ మీడియా వేదికగా షేర్ చేసింది. ఆటగాళ్లతో చక్కగా మమేకం అవ్వడం చాలా ముఖ్యమని, ఐపీఎల్‌లో కొందరు ప్లేయర్లతో పనిచేశానని, వారితో ఇప్పటికే కాస్త కనెక్ట్ అయ్యానని మోర్కెల్ తెలిపాడు. ఇకపై భారత శిబిరంలో ఉండి ఆటగాళ్లతో స్నేహపూర్వక బంధాన్ని ఏర్పరచుకోవడం కీలకమని అతడు అభిప్రాయపడ్డాడు. కాగా మోర్కెల్ 2006 నుంచి 2018 వరకు దక్షిణాఫ్రికాకు 12 ఏళ్లపాటు సుదీర్ఘకాలం ఆడాడు. అన్ని ఫార్మాట్లలో కలిపి 247 అంతర్జాతీయ మ్యాచ్‌లు ఆడి 544 వికెట్లు పడగొట్టాడు. ఇక, ఐపీఎల్‌లో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టుకు గౌతమ్ గంభీర్‌తో కలిసి ఆడిన మోర్కెల్... గంభీర్ తో కలిసి లక్నో సూపర్ జెయింట్స్ టీమ్ కోచింగ్ బృందంలో ఒకడిగా పనిచేశాడు.

# పాకిస్థాన్ గడ్డపైనే ఛాంపియన్స్ ట్రోఫీ.. మార్చేది లేదు: ఐసీసీ చీఫ్



వచ్చే ఏడాది ప్రారంభంలో జరగనున్న ఛాంపియన్స్ ట్రోఫీకి పాకిస్థాన్ ఆతిథ్యమివ్వనున్న సంగతి తెలిసిందే. ఈ టోర్నీలో తలపడేందుకు భారత జట్టు దాయాది దేశానికి వెళ్తుందా..! లేదా అనే దానిపై ఇంకా స్పష్టత లేదు. ప్రభుత్వం అంగీకారం తెలిపితేనే టీమిండియా.. పాక్‌లో పర్యటిస్తుంది.. లేదంటే లేదు. జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, అది దాదాపు అసంభవమే. ఒకవేళ భారత జట్టు పాక్ పర్యటనకు నో చెప్తే, టోర్నీని మరొకచోటికి తరలిస్తారని వార్తలు రాగా.. ఐసీసీ స్పందించింది. పాకిస్థాన్‌లో జరగాల్సిన ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని తరలించే ఆలోచన లేదని ఐసీసీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ జియోఫ్ అల్లార్డిస్ ఒక ప్రకటనలో తెలిపారు. యధాతథంగా పాక్ గడ్డపైనే టోర్నీ నిర్వహిస్తామని తేల్చి చెప్పాడు. దాంతో టోర్నీని మరొకచోటికి తరలిస్తారని వస్తున్న పుకార్లకు ఫుల్‌స్టాప్ పడింది.

**కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తేనే..**

ఈ విషయంపై ఈ ఏడాది ప్రారంభంలోబీసీసీఐ వైస్ ప్రెసిడెంట్ రాజీవ్ శుక్లా మాట్లాడుతూ. కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తేనే భారత జట్టు పాకిస్థాన్ వెళ్తుందని స్పష్టం చేశారు. ఈ విషయంలో భారత ప్రభుత్వం ఏది చెబితే అది చేస్తామని వెల్లడించారు. భారత ప్రభుత్వ నిర్ణయమే తమ తుది నిర్ణయమని శుక్లా చెప్పారు.

**హైబ్రిడ్ మోడల్**

ఒకవేళ భారత జట్టు పాకిస్థాన్‌లో పర్యటించకపోతే, హైబ్రిడ్ మోడల్‌లో టోర్నీ నిర్వహించాలని ఐసీసీ ప్లాన్ చేస్తోంది. అయితే, అందుకు పాక్ క్రికెట్ బోర్డు అంగీకరించాలి. ఈ విషయమై కొన్ని నెలలుగా బీసీసీఐ–ఐసీసీ–పీసీబీ చర్చలు జరుగుతూనే ఉన్నాయి. బయట నిర్వహించడానికి పీసీబీ అంగీకారం తెలిపితే, రోహిత్ సేన ఆడే మ్యాచ్‌లు దుబాయ్ వేదికగా జరగనున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది.

# పేస్‌తో భయపెట్టేలా వ్యూహాలు.. భారత్ - బంగ్లా తొలి టెస్టుకు ఎర్రటి పిచ్



భారత్–బంగ్లాదేశ్ జట్ల మధ్య ప్రారంభం కానున్న రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు సమయం దగ్గరపడుతోంది. మరో ఐదు రోజుల్లో ఈ సిరీస్ తెరలేవనుంది. ఇప్పటికే ఇరు దేశాల బోర్డులు తమ తమ జట్లను ప్రకటించగా.. ఆటగాళ్లు ప్రాక్టీస్‌లో తలమునకలై ఉన్నారు. తొలి టెస్టుకు చెన్నై, రెండో టెస్టుకు కాన్పూర్ ఆతిథ్యమివ్వనున్నాయి. ఇదిలావుంటే, చెన్నై గడ్డపై బంగ్లాదేశ్ బ్యాటర్లకు అడ్డుకట్ట వేసేందుకు టీమిండియా అదిరిపోయే వ్యూహాన్ని అనుసరిస్తోంది. చెన్నై వేదికగా భారత్– బంగ్లా మధ్య జరగనున్న తొలి టెస్టుకు రెడ్ సాయిల్ పిచ్ సిద్ధం చేసినట్లు జాతీయ మీడియా పేర్కొంది. ఎర్రమట్టి పిచ్ బ్యాటర్లకు అనుకూలంగా ఉండటంతో పాటు పేసర్లకు అనుకూలిస్తుంది. ఈ నిర్ణయంతో బంగ్లాదేశ్ జట్టుకు కఠిన సవాళ్లు ఎదురు కానున్నాయి. నిజానికి బంగ్లాదేశ్ జట్టు స్వదేశంలో ఎక్కువగా బ్లాక్ సాయిల్ పిచ్‌పై ఆడుతుంది. నల్లటిమట్టి పిచ్‌లు బ్యాటింగ్‌కు ప్రతికూలంగా, స్పిన్‌కు అనుకూలిస్తాయి. అలాంటిది వారిని ఇప్పుడు రెడ్ సాయిల్ పిచ్‌తో ఇబ్బంది పెట్టనున్నారు. పేస్‌కు అనుకూలించే ఎర్ర మట్టి పిచ్‌పై బుమ్రాను ఎదుర్కోవడం బంగ్లా బ్యాటర్లకు కష్టమైన పనే.

**ఫలితం వచ్చేనా..!**

ఎర్రమట్టి పిచ్‌లో బంకమట్టి చాలా తక్కువగా ఉంటుంది. దాంతో మొదటి రెండు రోజులు బౌన్స్ ఎక్కువ ఉంటుంది. ఇది సీమర్లకు అనుకూలం. రోజులు గడిచేకొద్దీ పిచ్‌పై పగుళ్లు ఏర్పడతాయి. చివరి రెండు రోజులు స్పిన్నర్లకు అనుకూలించనుంది. ఈ మ్యాచ్‌లో ఫలితం వచ్చే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. భారత త్రయం బుమ్రా, జడేజా, అశ్విన్‌లను ఎదుర్కోవడం బంగ్లా బ్యాటర్లకు అంత సులువైన పైని కాదు.

త్వరలో భారత్, ఆస్ట్రేలియా జట్ల మధ్య బోర్డర్–గవాస్కర్ ట్రోఫీ 2024 జరగనుంది. ఇందులో భాగంగా ఇరు జట్ల మధ్య ఐదు టెస్ట్ మ్యాచ్‌లు జరగనున్నాయి. బహుశా ఈ పర్యటనను దృష్టిలో ఉంచుకుని భారత్– బంగ్లా తొలి టెస్టుకు ఎర్రమట్టి పిచ్ ఎంపిక చేసిండొచ్చు.

**టెస్టు సిరీస్ షెడ్యూల్**

**తొలి టెస్టు: సెప్టెంబర్ 19 నుంచి సెప్టెంబర్ 23 వరకు (చెన్నై)**

**రెండో టెస్టు: సెప్టెంబర్ 27 నుంచి అక్టోబర్ 1 వరకు (కాన్పూర్)**

# డబుల్ ఇస్మార్ట్ దెబ్బకు నితిన్ సినిమా కూడా!



యంగ్ హీరో నితిన్ ప్రస్తుతం వెంకీ కుడుముల దర్శకత్వంలో రాబిన్ హుడ్ మూవీ చేస్తున్నారు. అలాగే వేణు శ్రీరామ్ దర్శకత్వంలో తమ్ముడు మూవీ తెరకెక్కుతోంది. ఈ రెండు సినిమాలపై నితిన్ చాలా హోప్స్ పెట్టుకున్నారు. భీష్మ తర్వాత నితిన్ కి సాలిడ్ హిట్ పడలేదు. దీంతో రాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలతో సక్సెస్ లు అందుకొని తన మార్కెట్ పెంచుకోవాలని నితిన్ భావిస్తున్నారు. ఈ రెండు చిత్రాల తర్వాత టాలెంటెడ్ డైరెక్టర్ విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో మూవీ చేయడానికి నితిన్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. %ూశ్రీంశీ =ము౦% – భార్య ముందు పరువు పోయింది.. నటుడి ఆవేదన! ఈ సినిమా ప్రైమ్ షో ఎంటర్టైన్మెంట్స్ నిరంజన్ రెడ్డి నిర్మించడానికి ముందుకొచ్చారు. ఈ సినిమా ఏకంగా 80 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా ప్రాజెక్ట్ గా చేయాలని విక్రమ్ కె కుమార్ భావిస్తున్నారు. డిఫరెంట్ కాన్సెప్ట్ తో మూవీ కథ సిద్ధం చేసారంట. విక్రమ్ కె కుమార్, నితిన్ కాంబినేషన్ లో 2012లో ఇష్క్ మూవీ వచ్చింది. ఫ్లాప్ లతో ఉన్న నితిన్ కి ఇష్క్ మంచి సక్సెస్ ఇచ్చి మరల లైన్ లోకి తీసుకొచ్చింది. అయితే నిరంజన్ రెడ్డి రీసెంట్ గా డబుల్ ఇస్మార్ట్ థీయాట్రికల్ రైట్స్ ని భారీ ధరకి కొనుగోలు చేశారు. ఈ మూవీ డిజాస్టర్ కావడంతో ఏకంగా 40 కోట్ల వరకు నష్టం వచ్చిందంట. ఈ నేపథ్యంలో దీంతో ఈ సినిమా నిర్మాణం భారం అవుతుందని డ్రాప్ అయ్యారంట. దీంతో ఇప్పుడు ఈ ప్రాజెక్ట్ ని సుధాకర్ చెరుకూరి టేకప్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. త్వరలో ఈ సినిమాకి సంబందించిన అఫీషియల్ ప్రకటన వచ్చే ఛాన్స్ ఉందంట. %ూశ్రీంశీ =ము౦% – 'వెనం: ది లాస్ట్ డ్యాన్స్' ట్రైలర్: గగుర్పొడిచే విన్యాసాలు సుధాకర్ చెరుకూరి ప్రస్తుతం మోక్షజ్ఞ హీరోగా ప్రశాంత్ వర్మ దర్శకత్వంలో మూవీ చేయబోతున్నాడు. అలాగే నాని, శ్రీకాంత్ ఓదేల కాంబినేషన్ లో మరో సినిమాని చేస్తున్నారు. నితిన్ ప్రస్తుతం చేస్తోన్న రెండు సినిమాలు కంప్లీట్ అయిన తర్వాత విక్రమ్ కె కుమార్ దర్శకత్వంలో మూవీని స్టార్ట్ చేసే అవకాశం ఉందంట. మేగ్జిమమ్ 2025లో ఈ సినిమా పట్టాలు ఎక్కొచ్చని ఇండస్ట్రీలో అనుకుంటున్నారు. ఇక డబుల్ ఇస్మార్ట్ నష్టం కారణంగా నిరంజన్ రెడ్డి హనుమాన్ సీక్వెల్ నిర్మణ బాధ్యతల నుంచి కూడా తప్పుకున్నారనే ప్రచారం నడుస్తోంది. బడ్జెట్ పరిధి పెరిగిపోవడంతో మైత్రీ మూవీ మేకర్స్ ఈ సినిమాని టేకప్ చేసినట్లు టాక్ వినిపిస్తోంది. ప్రస్తుతం నిరంజన్ రెడ్డి సాయి ధరమ్ తేజ్ తో చేస్తోన్న మూవీ షూటింగ్ దశలో ఉంది. ఈ సినిమా కూడా భారీ బడ్జెట్ తోనే తెరకెక్కుతోంది.



రుహానీ శర్మ ట్రెడిషన్ లుక్ స్లేస్



దక్ష నాగర్కర్ ఎరుపు రంగులో దేవదూతలా మెరుస్తుంది

On behalf of Printed, Published and owned by GANTYADA APPA RAO, D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh. Printed At SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS D.No:38-4-217/A, Maharani street, Marripalem, Visakhapatnam -530018, Andhrapradesh.
Editor: G.APPARAO, Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, e-mail:penpower9@gmail.com